కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా అనారోగ్యానికి గురికావచ్చు






జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 7 ఏప్రిల్ 2026 పేజీలు : 8




# తెలంగాణ అభివృద్ధి అదిలాబాద్ ద్వారానే ప్రపంచానికి చూపుతాం

పిప్పిరి గ్రామ బహిరంగ సభ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి

రాజకీయాల్లో విశ్వసనీయత ఉండాలి

అదిలాబాద్ జిల్లాను పారిశ్రా మిక ప్రాంతంగా మారుస్తాం

జూన్ 2 లోపల అదిలాబాద్ ఎయిర్ పోర్టుకు శిలాఫలకం

తుమ్మిడిహట్టి దగ్గర చేవెళ్ల ప్రాణహిత మళ్లీ ప్రారంభిస్తాం

ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీ రు ఇచ్చి తీరుతాం : మేము పాల కులం కాదు.. మీ సేవకులం

తెలంగాణ అభివృద్ధినీ అది లాబాద్ ద్వారానే ప్రపంచానికి చూపుతామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చే శారు. అదిలాబాద్ జిల్లాను పారిశ్రామిక ప్రాంతంగా మారుస్తామనీ, భూ సేకరణ ప్రక్రియ వేగంగా సాగుతున్నదని, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పీపుల్స్ మార్స్ పాదయాత్ర చేపట్టి మూడేళ్లు పూర్తి చేసుకు న్న నేపథ్యంలో సోమవారం బోథ్ నియోజకవర్గం బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో నిర్వహించిన ప్రగతి ప్రణాళిక ప్రజా పాలనా



# నిర్లక్ష్యానికి నిలువెత్తు గాంధీ పార్క్




"పూజలుంటేనే గుర్తొస్తామా? పాడైపోతే మరిచిపోతారా?"
-- గాంధీ, నెహ్రూల ప్రశ్న

"ఒకరోజేనా గౌరవం? మిగతా రోజులు నిర్లక్ష్యమా?"
-- బాపూజీ, నెహ్రూల ఆవేదన



# తెలంగాణ అభివృద్ధి అదిలాబాద్ ద్వారానే ప్రపంచానికి చూపుతాం







**పిప్పిరి గ్రామ బహిరంగ సభ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి**

**రాజకీయాల్లో విశ్వసనీయత ఉండాలి**

**అదిలాబాద్ జిల్లాను పారిశ్రా మిక ప్రాంతంగా మారుస్తాం**

**జూన్ 2 లోపల అదిలాబాద్ ఎయిర్ పోర్టుకు శిలాఫలకం**

**తుమ్మిడిహట్టి దగ్గర చేవెళ్ల ప్రాణహిత మళ్లీ ప్రారంభిస్తాం**

**ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీ రు ఇచ్చి తీరుతాం**

**మేము పాల కులం కాదు.. మీ సేవకులం**

**అదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** తెలంగాణ అభివృద్ధినీ అది లాబాద్ ద్వారానే ప్రపంచానికి చూపుతామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చే శారు. అదిలాబాద్ జిల్లాను పారిశ్రామిక ప్రాంతంగా మారు స్తామనీ, భూ సేకరణ ప్రక్రియ వేగంగా సాగుతున్నదని, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి మూడేళ్లు పూర్తి చేసుకు న్న నేపథ్యంలో సోమవారం బోథ్ నియోజకవర్గం బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో నిర్వహించిన ప్రగతి ప్రణాళిక ప్రజా పాలనా బహి రంగ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం ప్రసంగించారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలన బాధ్యతా రహిత్యాంగా కొన సాగిందని, విద్యా, వైద్యం ఆ దిలాబాద్ జిల్లా ప్రాంతా నికి ఇ ప్పటికీ అందలేదని, గత పా లకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం పూర్తిగా వెనుక బడి పోయింద ని అన్నారు. అదిలాబాద్ లో అపారమైన ఖనిజ సంపద ఉందని, పోరాట యోధుడు కొమురం భీం ఈ ప్రాంత బిడ్డే నని, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కొట్లాడిన చరిత్ర ఈ గడ్డదని అన్నారు. అదే స్ఫూర్తితో గత మూడేళ్ల క్రితం అప్పటి సిఎల్పీ నేత భట్టి విక్ర మార్క పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభించి 1400 కి.మీ. పీ పుల్స్ మార్చ్ పాదయాత్ర చేప ట్టారని, దీని ద్వారా ప్రజాసమ స్యలను తెలుసుకున్నారని అ న్నారు. ప్రతి సమస్యను ఎప్ప టికప్పుడు నాదృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఇందు లో భాగంగానే ఇచ్చిన హామీ లను ప్రజల వారీగా పరిష్కరి స్తున్నామని, బోథ్ నియోజకవర్గంలో సుమారు రూ. 1250 కోట్ల నిధుల వ్యయంతో అభి వృద్ధి పనులను ప్రారంభించా మని అన్నారు. పేద వారికి స్వంతంగా ఇళ్లు ఉండాలని ఉద్దేశ్యంతో ప్రతి నియోజక వ ర్గానికి రూ. 3500 కోట్ల నిధుల తో పేద వారికి ఇందిరమ్మ ఇ ళ్లు నిర్మిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 22 వే ల, 500 కోట్ల నిధులతో 4 ల క్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ల ను ఇప్పటి వరకు నిర్మించామని. తాము ఏ కార్యక్రమం చేసినా పేద వాళ్ల కోసమే నని అ న్నారు. ఎన్నికల వరకే రాజ కీయాలు ఉండాలని ఆ తరు వాత అంతా అభివృద్ధి, సంక్షే మం ఎజెండాగా ముందుకు పోతున్నామని అన్నారు. ఎ న్ని కష్టాలు పెట్టినా తట్టుకుని నిలబడ్డామని, అభివృద్ధి సభ లు పార్టీలకు అతీ తంగా నిర్వ హి స్తున్నామన్నారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి పక్షాలకు అవకాశం ఇస్తు న్నామని పేర్కొన్నారు. చట్ట స భలోనే కాదు.. బహిరంగ సభ ల్లో కూడా అవకాశం ఇస్తున్నా మని, వారి వారి నియోజక వర్గాల్లో నెలకొన్న సమస్యల ను తెలుసు కున్నామని, ప్రతి పక్ష ఎమ్మెల్యేలు అని చూడ కుండా వారికి కూడా నిధుల ను మంజూరు చేసి విడుదల చేస్తున్నామని అన్నారు. ప్రజ ల కోసం ప్రజా పాలన తీసుకు రావాలని అనాదు పోరా డా మని, ఇచ్చిన హామీలను నెర వే రుస్తున్నామని అన్నారు. తాము చేసిన అభివృద్ధిని చూసి కొంత మంది ఓర్వడం లేదని, వచ్చే జూన్ 2 లోపల అదిలాబాద్ వచ్చి ఎయిర్ పో ర్టుకు శిలాఫలకం వేస్తామని, తుమ్మిడి హట్టి దగ్గర చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టు పనులు మళ్లీ ప్రారంభించి, ఆదిలాబా ద్ జిల్లాకు సాగు నీరు ఇచ్చి తీ రుతాం అని నొక్కి చెప్పారు. బాసర ఆలయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని, బా సర ఆలయ పవిత్రము కాపా డుతాం అని,దేశంలోనే గొప్ప ఆలయంగా బాసరను తీర్చిది ద్దుతామని, ఇందు కోసం రూ. 225 కోట్లు నిధులు వెచ్చించి మరింత సుందరంగా అభివృ ద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బాసర నుంచి భద్రాచలం వర కు ఆలయాలను అభివృద్ధి ప రుస్తాం. దేశంలో ఈ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 3.కో ట్ల 15 లక్షల మంది లబ్ధిదారు లకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యంను అంది స్తున్న ఏకైక ప్రభుత్వం మాదని, తాము పాలకులం కాదు.. మీ సేవకులం అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పిప్పిరిలో బ హిరంగ సభనా ఆలోచన కాదు ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు.రూ.1238 కోట్ల విలువైన పనులకు శంకుస్థా పన చేసిన ముఖ్యమంత్రి కి ఆయన కృతజ్ఞతలు తెలిపా రు.అధికారం అంటే హోదా అని అధికారం అంటే పెత్తనం చేయడమే అనే ఆలోచన సీ ఎం రేవంత్ రెడ్డి కి గాని డి ప్యూటీ సీఎం గా నాకు కానీ మా క్యాబినెట్ సభ్యుల ఎవ రికి ఆ ఆలోచన లేదని అన్నా రు.రాష్ట్ర ప్రభుత్వానికి మాన వీయ కోణం ఉందని, అంతరా లు లేని సమాజం నిర్మించాల న్న ఆలోచనతో ప్రపంచంతో మన బిడ్డలు పోటీ పడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిం చాలని సీఎం రేవంత్ రెడ్డి ఆ లోచన చేశారని అన్నారు. ఒ క్కో పాఠశాలను 200 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామ న్నారు. దేశంలోని ఏ రాష్ట్రం లో ఈ తరహా పాఠశాలలు లేవని అన్నారు.ఈ రాష్ట్రంలో పుట్టడం పెరగడం అదృష్టంగా ప్రజలు భావించాలి అన్న రీతి లో పరిపాలన సాగుతుందని అన్నారు. ప్రజలే కేంద్రంగా పా లన సాగాలి ప్రజల ఆలోచన మా విధానం ప్రజల ఆలోచన మా ఎజెండా అని తెలిపారు.కోరి తెచ్చుకున్న తెలంగాణ ప్ర జల చేత పరి పాలించబడాల ని, ఫ్యూడల్స్ ద్వారా కాదని అన్నారు.ప్రజల చేత ప్రజల కొరకు ఏర్పడిన, ప్రజల కోసం ఆలోచన చేసే ప్రభుత్వాన్ని గుండెలో పెట్టుకొని కాపాడు కోవాలని కోరారు.ప్రతి హామీని నెరవేరుస్తున్నాం ప్రజలకు చే రవేస్తున్నాం పైసా పైసా పోగు చేస్తాం ప్రజలకే పంచుతాం అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కో సం రాజీవ్ యువ వికాసం, కో టి మంది మహిళలను కోటీ శ్వరులను చేస్తాం అని అన్నారు.ఇంటి పెద్ద కు అనుకోని ప్ర మాదం జరిగితే భరోసాగా ని లవాలన్న ఆలోచనతో రాష్ట్రం లోని ప్రతి కుటుంబానికి 5 లక్షల ఇందిరమ్మ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం అని పే ర్కొన్నారు.రాష్ట్రంలోని ఏ బిడ్డ కాలే కడుపుతో బడికి వెళ్లవ ద్దని భావించిన సీఎం ప్రతిబిడ్డ బడికి రాగానే ఉదయం అల్పాహారంతో పాటు రాగి జా వ లేదంటే పాలు ఇవ్వాలని నిర్ణయించాం అన్నారు. అక్షరాన్ని ఆయుధంగా మార్చుకొని తన కుటుంబాన్ని కాదు రా ష్ట్రాన్ని పైకి తెస్తారని విద్య కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

**నిరంతరం అక్రిడిటేషన్ దర ఖాస్తుల ప్రక్రియ**

**సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ చ్. ప్రియాంక**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దర ఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రిడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## మైనర్ అమ్మాయి పై అత్యాచార యత్నం చేసిన నిందితుడు అరెస్టు.

**-అత్యాచారయత్నం కేసులో అదుపులో నిందితుడు, -నిందితుడి పై చట్టపరమైన చర్యలు తప్పవు**

**-అమల్లో 30 పోలీస్ యాక్ట్, అనుమతులు లేకుండా నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిషేధం**

**-సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా దుష్ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు**

**-నిందితునిపై బోథ్ పోలీస్ స్టేషన్లో కిడ్నాప్, పోక్సో కేసు నమోదు**

**-అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**బోథ్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగిన అత్యాచారయత్నం కేసు లో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ,

**వివరాలలో**

సోమవారం సాయంత్రం సమయంలో బోథ్ లోని మైనర్ అమ్మాయిని కిడ్నాప్ చేసి అత్యాచారయత్నం చేసిన నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితునిపై కిడ్నాప్, పోక్సో మరియు అత్యాచార కేసులు నమోదు చేయబడినట్లు తెలిపారు. నిందితునిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని ఎలాంటి నిరసనలకు, ర్యాలీలకు, ధర్నాలకు అనుమతులు లేవని తెలిపారు. సోషల్ మీడియా పై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్ ఉల్లంఘన జరిగితే వారిపై చర్యలు తప్పవన్నారు. ఎలాంటి సమస్యలకైనా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని సామరస్యతతో చట్ట ప్రకారం పోలీసులు నిందితులపై చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని, తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలియజేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం చేయవద్దని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తేల ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు గాంధీ పార్క్

### “పూజలుంటేనే గుర్తొస్తామా? పాడైపోతే మరిచిపోతారా?” -- గాంధీ, నెహ్రూల ప్రశ్న

### “ఒకరోజేనా గౌరవం? మిగతా రోజులు నిర్లక్ష్యమా?” -- బాపూజీ, నెహ్రూల ఆవేదన

### “జయంతికేనా జ్ఞాపకం? రోజువారీకి నిర్లక్ష్యమా?” -- గాంధీ పార్క్ దుస్థితి














**మంచిర్యాల, 6,ఏప్రిల్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా లోని మంచిర్యాల పట్టణం నడిబొడ్డున ఉన్న “ పురపాలక సంఘం గాంధీ పార్క్ “ ప్రస్తుతం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. స్వాతంత్ర్య సమరయోధులైన మహాత్మా గాంధీ, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలు ఉన్న ఈ పార్క్‌కి తగిన సౌకార్యాలు ,సంరక్షణ లేకపోవడం ప్రజల్లో ఆవేదన కలిగిస్తోంది. పార్క్ మధ్యలో ఏర్పాటు చేసిన నీటి ఊట పనిచేయక పోవడం, చుట్టూ చెత్త పేరుకుపోవడం, మొక్కలు ఎండిపోవడం వంటి దృశ్యాలు అక్కడి దుస్థితిని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఒకప్పుడు ప్రజల సందడితో కళకళలాడిన ఈ ప్రదేశం నేడు వెలవెలబోతూ కనిపిస్తోంది. “మా పరిస్థితి ఏమిటి?” అని గాంధీజీ, నెహ్రూ విగ్రహాలే ప్రశ్నిస్తున్నట్లుగా అక్కడి పరిస్థితి ఉంది. ప్రజల రాకపోకలు తగ్గిపోవడంతో పార్క్ తన ప్రాధాన్యతను కోల్పోయినట్లు కనిపిస్తోంది. రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు గాంధీ జయంతి, నెహ్రూ జయంతి రోజుల్లో మాత్రమే వచ్చి పూలమాలలు వేసి, నినాదాలు చేసి వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కూడా ఆ రోజుల్లో మాత్రమే హాజరై తమ కార్యక్రమాన్ని ముగించుకొని వెళ్లిపోతున్నారు. ఇతర సందర్భాల్లో సంఘాల నాయకులు ఇక్కడ నిరాహార దీక్షలు చేపట్టి వెళ్లిపోవడం తప్ప, పార్క్ అభివృద్ధిపై ఎలాంటి శాశ్వత చర్యలు కనిపించడం లేదు.

**నిధులు ఖర్చుయినా... ఫలితం ఎక్కడ?**

ఈ గాంధీ పార్క్ అభివృద్ధి కోసం పద్నాలుగవ ఆర్థిక సంఘం నిధుల కింద సుమారు 12 లక్షల రూపాయలతో 2019 , జనవరి, 26 న గణతంత్ర దినోత్సవం సందర్భంగా అప్పటి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పనులను ప్రారంభించినట్లు శిలాఫలకం చెబుతోంది. ఆ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, శాసన మండలి సభ్యులు, మున్సిపల్ ప్రతినిధులు పాల్గొన్నారు. అయితే ఆ నిధులు ఎలా వినియోగించబడ్డాయి? అభివృద్ధి పనులు ఎందుకు కొనసాగలేదు? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**మరోసారి శంకుస్థాపన... అదే పరిస్థితి?**

ఇక పట్టణ ప్రగతి నిధుల కింద గాంధీ పార్క్‌లో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ కాంస్య విగ్రహాల ప్రతిష్ఠాపనతో పాటు సుందరీకరణ పనుల కోసం సుమారు 30 లక్షల రూపాయల అంచనాలతో 2021, సెప్టెంబర్, 29 న మళ్లీ కార్యక్రమం చేపట్టారు. అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఈ పనులకు శంకుస్థాపన చేశారన్నట్లు మరో శిలా పలకం ఉన్నది .ఈ కార్యక్రమంలో అప్పటి పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ విప్, జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్, శాసన మండలి సభ్యులు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డ్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.అయితే ఈ పనులలో భాగంగా గాంధీ, నెహ్రూ కాంస్య విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేసినట్లు కనిపిస్తుండగా, సుందరీకరణ పనులు మాత్రం పూర్తి స్థాయిలో అమలు కాలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగించ బడ్డాయా? లేక పనులు మధ్యలోనే ఆగిపోయాయా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**పార్కు అంశపై ఇంతటి నిర్లక్షానికి బాధ్యులు ఎవరు ?**

ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ప్రజాప్రతినిధులా? లేక మున్సిపల్ అధికారులా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఈ పార్క్ అభివృద్ధిపై అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ప్రత్యేకంగా స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముందడుగు వేసి, సంబంధిత అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేసి ఈ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**అవసరమైన సౌకర్యాలు.................**

పార్క్‌లో తాగునీటి సదుపాయం, పూల మొక్కలు, హరిత వనం అభివృద్ధి, చిన్నపిల్లల ఆట స్థలం, నీటి ఊట పునరుద్ధరణ, పరిశుభ్రత వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఈ పార్కును మరింత పెద్దగా చేయాలి. ఇలా చేస్తే ఈ పార్క్ మళ్లీ ప్రజలను ఆకర్షించే కేంద్రంగా మారే అవకాశం ఉంది.అలాగే రాత్రి ,పగలు ఒక వాచ్ మెన్ లను నియమించాలి .

**ముగింపు...............**

మంచిర్యాల పట్టణం రోజు రోజుకీ అభివృద్ధి చెందుతూ జిల్లా కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో, ఇతర ప్రాంతాల నుండి ప్రజల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధీ పార్క్‌ను అభివృద్ధి చేయడం అత్యవసరం.ఇప్పటికైనా మేయర్, మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు మరియు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని గాంధీ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఈ పార్క్ నిర్లక్ష్యానికి ప్రతీకగా మిగిలిపోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**మంచిర్యాల, 6,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మంచిర్యాల పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పలు డివిజన్లలో పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండా గద్దెలను ప్రారంభించారు.మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అరుణక్క నగర్, 7వ డివిజన్ ఆర్కే–8 కాలనీ, 13వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ మరియు 38వ డివిజన్ 100 ఫీట్ రోడ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బీజేపీ జెండా గద్దెలను ఆయన ప్రారంభించి జెండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల కృషి వల్లే ఈరోజు బీజేపీ దేశవ్యాప్తంగా అత్యధిక రాష్ట్రాల్లో అధికారంలో ఉందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ‘అంత్యోదయ’ సిద్ధాంతంతో చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని పేర్కొన్న ఆయన, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## పెన్షన్ సవరణ కోసం జంతర్-మంతర్ ధర్నా ఘన విజయం: పి.కె. సింగ్ రాథోర్




**మంచిర్యాల , 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి ):** పెన్షన్ సవరణ డిమాండ్‌తో మార్చి 30న జంతర్–మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా ఘన విజయాన్ని సాధించిందని ఏఐఏసీఈ/ఏఐసీపీఏ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టిని ఆకర్షించగలిగామని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ ఉద్యమానికి విశేష మద్దతు లభించినట్లు తెలిపారు. కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్), సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) పరిధిలోని ప్రాంతాలతో పాటు హైదరాబాద్, బెంగళూరు, కేరళ, విశాఖపట్నం, తలచర్, భువనేశ్వర్, బిలాస్పూర్, నాగ్‌పూర్, రాయ్‌పూర్, కొర్బా, రాంచీ, కోల్‌కతా, అసన్సోల్, గౌహతి, పట్నా, భాగల్పూర్, ధన్‌బాద్ తదితర ప్రాంతాల్లో స్థానిక స్థాయిలో ధర్నాలు నిర్వహించారని తెలిపారు.అదేవిధంగా “మెంటల్ ధర్నా” అనే వినూత్న విధానానికి కూడా విశేష స్పందన లభించిందని, ఇది కేంద్ర ప్రభుత్వానికి సానుకూల సంకేతాలను పంపిందని ఆయన అభిప్రాయ పడ్డారు.ఈ ఉద్యమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పెన్షన్ సవరణ సాధనలో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.పెన్షన్ సవరణకు మద్దతుగా ప్రధాన మంత్రికి వినతిపత్రాలు పంపిన సీఐఎల్, ఎస్‌సీసీఎల్ రిటైర్డ్ బోర్డు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఢిల్లీ ఏఐఏసీఈ, ఏఐసీపీఏ ప్రతినిధులు ఓంకార్ సింగ్, ఏ.కే. శర్మ, జి.కె. రాఘవ్, తరుణ్ కుమార్, వినయ్ కుమార్‌ల కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్‌తో పొత్తు ధర్మం ఇకనైనా పాటించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్



**మంచిర్యాల, 6 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో సిపిఐ పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నప్పటికీ, స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఆ నిబద్ధతను పాటించలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ విమర్శించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర నాయకత్వం చర్చించినప్పటికీ మంచిర్యాల నియోజక వర్గంలో కార్పొరేషన్ విషయంలో కాంగ్రెస్ సమన్వయ లోపంతో వ్యవహరించిందని, ఏకపక్షంగా సీట్లు ప్రకటించుకోవడం వల్ల కమ్యూనిస్టు పార్టీకి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నూరు లో కూడా పలుదఫాలుగా చర్చలు జరిగినప్పటికీ స్థానిక నాయకత్వం పార్టీని అగౌరవపరిచే విధంగా వ్యవహరించడంతో అక్కడ బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు అనివార్యమైందని అన్నారు. బెల్లంపల్లిలో సైతం నామినేషన్ల వరకు పార్టీని మభ్యపెట్టి ఇబ్బందులకు గురిచేశారని, దీనివల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ఓట్లు అవసరమైనప్పుడు పొత్తులు పెట్టుకుని, ఆ తర్వాత కమ్యూనిస్టులను విస్మరించడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. క్యాతనపల్లి లో బిఆర్ఎస్, సిపిఐ పొత్తును ప్రజలు హర్షించారని, అక్కడ గెలిచిన 14 మంది కౌన్సిలర్లను అభినందిస్తు న్నట్లు తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పట్ల కూడా పార్టీ సంతృప్తి వ్యక్తం చేస్తోందని అన్నారు.గత 52 రోజులుగా అనేక ప్రలోభాలను తట్టుకుని పార్టీ నిబద్ధత కోసం కార్యకర్తలు నిజాయితీగా నిలబడ్డారని శంకర్ గుర్తుచేశారు. సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో సిపిఐకి బలమైన క్యాడర్ ఉందని, భవిష్యత్తులోనైనా కాంగ్రెస్ పార్టీ మైత్రీ సంబంధాలను గౌరవించాలని ఆకాంక్షించారు. ఒకవైపు పార్టీ నిర్మాణం, మరోవైపు ప్రజా పోరాటాలతో జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ, ఈ నెల 1 నుండి 10 వరకు నిర్వహించే ఇంటింటికి సిపిఐ నిధి సేకరణ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఖలీందర్ అలీ ఖాన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, దేవి పోచన్న, కామెర దుర్గారాజ్, కుంచాల శంకరయ్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు యోసఫ్, తాళ్లపెల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ యునైటెడ్ నేషన్స్‌లో వాంకిడి విద్యార్థుల సత్తా



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్‌లో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో వాంకిడి విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ వాంకిడి పాఠశాలకు చెందిన విద్యార్థి జాడే ప్రజ్ఞాన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో జాడే ప్రజ్ఞాన్ ప్రథమ బహుమతి సాధించగా, లోబడే అఖిల ద్వితీయ బహుమతిని అందుకున్నారు. అలాగే ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పరీక్షించే స్పెల్ బీ పోటీల్లో కూడా జాడే ప్రజ్ఞాన్ మొదటి స్థానం దక్కించుకున్నారు.కార్యక్రమంలో భాగంగా వాతావరణ మార్పుల కారణాలు, నివారణ చర్యలపై మోడల్ యునైటెడ్ నేషన్స్ వేదికగా చర్చలు నిర్వహించారు. విద్యార్థులకు గైడ్ టీచర్లుగా కిల్లి వెంకట్రావు, నాగరాజు, శ్రీనివాస్ కుమార్ మార్గనిర్దేశం చేశారు. ఒకే పాఠశాలకు చెందిన జాడే ప్రజ్ఞాన్ జిల్లాస్థాయిలో మూడు బహుమతులు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నటరాజ్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ప్రమాదం అంచున ప్రయాణం! అధికారుల పట్టింపు కరువు!



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్06(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల,గుడిపేటతో పాటుగా రాపల్లి గ్రామంలో ఉన్న నేషనల్ హైవే--63పై భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వాహనదారులకు ప్రమాదకరంగా మారుతోంది. రహదారిపై రోజు వేల వాహనాలు ప్రయాణిస్తుంటాయి.రహదారి పై గుంతలు,ఎత్తు వంపులు ఉండటంతో పాటు రహదారి అంచుల వద్ద సేఫ్టీ ఏర్పాట్లు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.ఈసమస్య పై పలుమార్లు స్థానికులు, వాహనదారులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది.నేషనల్ హైవే అధికారులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్య పరిష్కారం ఆలస్యం అవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.రహదారి అంచుల వద్ద సేఫ్టీ ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయడం,గుంతలు పూడ్చడం,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం అయ్యారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని వాహనదారులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మంచిర్యాల జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండిపాటు



**మంచిర్యాల, 6, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ ను అక్రమంగా అరెస్ట్ చేయడం పై మంచిర్యాల జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. "ప్రజా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తారనే భయంతోనే ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడుతోంది. అరెస్టులు గొంతులను నొక్కలేవు. నిర్బంధాలు మా పోరాట పటిమను పెంచే అంశమే, తగ్గించవు." పార్టీ నాయకులు వెంటనే గైని సాయి మోహన్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "నిరసన తెలపడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ఈ హక్కును నొప్పించడం జరుగుతోంది" అని వారు చెప్పారు.మంచిర్యాల జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఈ ఘటనా చర్యకు వ్యతిరేకంగా ప్రజల మద్దతుతో పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# మహిళల, చిన్నారుల భద్రతకు పోలీస్ ప్రత్యేక చర్యలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** అసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ మహిళలు, చిన్నారుల భద్రతను కీలకంగా భావిస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా ఎస్పీ నితికా పంత్ తెలిపారు, "మహిళలు, యువతులు ఎటువంటి హింసకు గురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించండి" అని. మహిళల రక్షణకు షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా కేంద్రాలు ద్వారా కృషి జరుగుతోంది. విద్యార్థినులు, మహిళలకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మార్చి నెలలో షీ టీం 71 హాట్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించి, 20 అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. 6 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని, 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఒక కేసులో కౌన్సిలింగ్ అందించారు.ఎస్పీ సూచించారు, సామాజిక మాధ్యమాల్లో జాగ్రత్తగా ఉండి వ్యక్తిగత వివరాలను రక్షించుకోవాలి. హింసకు గురైన వారు నేరుగా పోలీసులను సంప్రదించలేని పరిస్థితుల్లో షీ టీంను సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలో రెండు షీ టీంలు పనిచేస్తున్నాయి. ఆసిఫాబాద్ డివిజన్ (8712670564), కాగజ్‌నగర్ డివిజన్ (8712670565) లేదా డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ చెప్పారు

# మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఇన్‌చార్జీల నియామకం పూర్తి

**డీసీసీ అధ్యక్షులు పిన్నిటి రఘునాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ**

**మంచిర్యాల, 6,ఏప్రిల్ (ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నిటి రఘునాథ్ రెడ్డి జిల్లా పరిధిలోని అనుబంధ సంఘాలు, మూడు నియోజక వర్గాలకు ఇన్‌చార్జీలను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు.

**ఫ్రంటల్ ఆర్గనైజేషన్ ట్రైనింగ్ ఇన్‌చార్జీలు:**

యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్, ఓబీసీ సెల్, ఎస్సి సెల్, అడ్వకేట్ సెల్‌లకు డీసీసీ జనరల్ సెక్రటరీ వేముల కృష్ణ ఇన్‌చార్జీగా వ్యవహరించనున్నారు. రాజీవ్స్ సేవాదళ్, మైనారిటీ సెల్, డాక్టర్ సెల్, ఐ ఎన్ టి యు సి , ఎస్టి సెల్‌లకు డీసీసీ జనరల్ సెక్రటరీ కాలవల జగన్‌మోహన్ రావు బాధ్యతలు చేపట్టారు. ఆర్గనైజేషన్ ట్రైనింగ్ విభాగానికి డీసీసీ ట్రెజరర్‌గా ముఖ్తా శ్రీనివాస్, అధికార ప్రతినిధులుగా కంకారి శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, బియ్యాల తిరుపతి నియమితులయ్యారు.

**బెల్లంపల్లి నియోజకవర్గం:**

బెల్లంపల్లి బ్లాక్‌కు డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన హరీష్ గౌడ్, జనరల్ సెక్రటరీ గలి మధు ఇన్‌చార్జీలుగా నియమితులయ్యారు. బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు మండలాలకు సుంకరి శ్రీనివాస్, జమ్మికుంట విజయ్, మొర్ల సుధాకర్‌లు డీసీసీ సెక్రటరీలుగా వ్యవహరించనున్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీకి పుస్కూరి విక్రమ్ రావు ఇన్‌చార్జీగా నియమితులయ్యారు. నెన్నెల్ బ్లాక్‌కు సూరం రవీందర్ రెడ్డి, చెన్న సూర్యనారాయణ ఇన్‌చార్జీలుగా నియమితులు కాగా, నెన్నెల్, వేమనపల్లి, భీమిని, కన్నేపల్లి మండలాలకు నలిమెల స్వామి, పురాణం సాయిరామ్ కౌశిక్, బానోత్ నీలయ్య, జనార్ధన్ రెడ్డిలను డీసీసీ సెక్రటరీలుగా నియమించారు.

**చెన్నూరు నియోజకవర్గం:**

చెన్నూరు బ్లాక్‌కు డీసీసీ వైస్ ప్రెసిడెంట్ రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పుల్లూరి లక్ష్మణ్ ఇన్‌చార్జీలుగా వ్యవహరించనున్నారు. చెన్నూరు, కోటపల్లి మండలాలకు కొండ్రు వెంకటేష్, గోనె నర్సయ్యలు డీసీసీ సెక్రటరీలుగా నియమితులయ్యారు. చెన్నూరు మున్సిపాలిటీకి బుక్య లక్ష్మణ్ నాయక్, మేరుగు చైతన్య ఇన్‌చార్జీలుగా ఉంటారు. మందమర్రి బ్లాక్‌కు బెల్లంకొండ కర్ణసాగర్ రావు, ధరణి సత్యనారాయణ ఇన్‌చార్జీలుగా నియమితులు కాగా, మందమర్రి, జైపూర్, భీమారం మండలాలకు దాగం సుధా రాణి, ఆకారం రమేష్, మహంకాళి శ్రీనివాస్‌లు డీసీసీ సెక్రటరీలుగా నియమితులయ్యారు. క్యాతన్‌పల్లి, మందమర్రి మున్సిపాలిటీలకు కిరణ్ గౌడ్, గోపతి బానేష్ ఇన్‌చార్జీలుగా వ్యవహరించనున్నారు.

**మంచిర్యాల నియోజకవర్గం:**

మంచిర్యాల బ్లాక్‌కు డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అర్కల హేమలత, హాజీపూర్ మండలానికి రేణిగుంట్ల రమేష్ ఇన్‌చార్జీలుగా నియమితులయ్యారు. మంచిర్యాల సిటీ కార్పొరేషన్



కో-ఆర్డినేటర్‌గా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మడసు వేణు వ్యవహరించనున్నారు. 1 నుండి 30 డివిజన్లకు రొడ్డ శారద, బొద్దున సంధ్యారాణి, 31 నుండి 60 డివిజన్లకు బొల్లం భీమన్న, పనస కళావతిలు ఇన్‌చార్జీలుగా ఉంటారు. లక్సెట్టిపేట బ్లాక్‌కు గురం మోహన్ రెడ్డి ఇన్‌చార్జీగా నియమితులు కాగా, దండేపల్లి, లక్సెట్టిపేట మండలాలకు ముకరంజా, ముజాఫర్ అహ్మద్ డీసీసీ సెక్రటరీలుగా వ్యవహరించనున్నారు. లక్సెట్టిపేట మున్సిపాలిటీకి అక్కల శకుంతల ఇన్‌చార్జీగా నియమితులయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింత బలోపేతం చేయాలని నూతన ఇన్‌చార్జీలకు డీసీసీ అధ్యక్షులు పిన్నిటి రఘునాథ్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రామకృష్ణాపూర్‌లోని జర్నలిస్ట్ కాలనీలో ఉందని తెలిపారు.

# జిల్లా అదనపు కలెక్టర్ సూచన ప్రజావాణి అర్జీలు వెంటనే పరిష్కరించాలి

**ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం కల్పించాలి**

**-- ఎం. డెవిడ్**

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారులను చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో లోకేశ్వర్ రావు తదితరులతో ఆయన అర్జీలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, పరిష్కారం కోసం అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ప్రతి వినతిని సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల వాసులు తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు: కాగజ్‌నగర్: బేతి సునందకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని వినతి. ఆసిఫాబాద్ మండలం, చోర్‌పల్లి గ్రామం: కొమ్ము విజయ తన భర్త మరణంతో వితంతువు పింఛన్ కోరారు. రెబ్బెన మండలం, వంకులం గ్రామం: కమిటే శంకర్ దివ్యాంగుల పింఛన్ కోసం దరఖాస్తు. రెబ్బెన మండలం, గోలేటి గ్రామం:



జాదవ్ రోహిదాస్ ఓపెన్‌కాస్ట్ గనుల కారణంగా నష్టపరిహారం ఇవ్వమని కోరారు. తిర్యాని మండలం, గంభీరావుపేట గ్రామం: లింగం పెల్లి చిన్నమ్మ తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని దరఖాస్తు. రెబ్బెన మండలం, నారాయణపూర్ గ్రామం: మన్నెంపల్లి అరుణకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి. కౌటాల మండలం, గురుడుపేట గ్రామం: చల్ల లక్ష్మి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు కోసం దరఖాస్తు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

## అసిఫాబాద్‌లో భాజపా 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** అసిఫాబాద్ జిల్లా భాజపా కార్యాలయంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం గారి అధ్యక్షతన 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వేదికలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరిగెల నాగేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరభద్ర చారి, మాజీ ఎంపీపీ ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున యాదవ్, సొల్లు లక్ష్మి, కృష్ణ కుమారి, కేసరి ఆంజనేయులు గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మెరుగు శంకర్, అసిఫాబాద్ మండల అధ్యక్షులు సుంకరి పెంటన్న, రుకుం ప్రహ్లాద్, కోట గొల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు. వీరిద్వారా పార్టీ జెండాను ఎగరావేసి, భాజపా శ్రేణులకు శుభాకాంక్షలు అందజేయబడినాయి. అరిగెల మాట్లాడుతూ, భాజపా 1980లో స్థాపించబడినప్పటి నుండి దేశంలోని హిందూ సాంఘిక, సాంస్కృతిక విలువలను పరిరక్షిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. వేదికలో భాజపా యొక్క కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి విజయాలు, 1999--2004 కేంద్ర పాలన, 2014 మరియు 2019 లోక్ సభ ఎన్నికల్లో ఘన విజయం గురించి వివరించారు.

## కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా అనారోగ్యానికి గురికావచ్చు

**కూరగాయలు, పండ్లను శుభ్రంగా కడిగి తీసుకోవాలి**

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ**



**మంచిర్యాల, 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాల లో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష, డైట్ ఇన్‌చార్జ్ కే. రజిత, ఎస్. సత్య రాణి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆహారం తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. కలుషిత ఆహారం తీసుకోవడం ద్వారా అనారోగ్యానికి గురికావచ్చు అని హెచ్చరించి, కూరగాయలు, పండ్లను శుభ్రంగా కడిగి తీసుకోవాలి అని సూచనలు ఇచ్చారు. కార్యక్రమాన్ని డైట్ ఇన్‌చార్జ్ కే. రజిత మరియు ఎస్. సత్య రాణి సమన్వయంగా నిర్వహించారు. విద్యార్థులు ఆహార భద్రతా నియమాలను అవగాహన చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలి అని గుర్తుచేశారు. విద్యార్థులకు ఆహార భద్రతా నియమాలు వివరించడం కలుషిత ఆహారం తీసుకోవడం ప్రమాదాలపై అవగాహనకూరగాయలు, పండ్లను శుభ్రంగా కడగడం ముఖ్యత అని వివరించారు.

# బీజేపీ పార్టీ, ప్రజల్లో జాతీయ భావన నింపే విధంగా కృషి

మంచిర్యాల, 6 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):దేశ ప్రజల్లో జాతీయ భావన నింపుతూ, దేశభక్తులను తయారు చేయడానికి భారతీయ జనతా పార్టీ (బిజెపి) కృషి చేస్తున్నదని మంచిర్యాల జిల్లా బిజెపి సీనియర్ నాయకులు మున్నా రాజా సిసోడియా, తుల మధుసూదన్ రావు లు అ న్నారు.భారతీయ జనతా పార్టీ 1980లో ఆవిర్భవించి నప్పటికీ, దాని విత్తనం 1951లో జనసంఘం రూపంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఏర్పాటు చేశారని వారు తెలిపారు. జాతీయ భావాలతో కూడిన ఈ పార్టీ దేశ భవిష్యత్తు, దేశ ప్రజల ప్రయోజనాలు, దేశ భద్రత, దేశ సంస్కృతి, సాంప్ర దాయాలను కాపాడడం కోసం పనిచేస్తోందన్నారు.బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంలో, జిల్లా కేంద్రంలోని ప్రధానకూడలి లో మైనార్టీ బిజెపి నాయకుడు తాజ్ ఆధ్వర్యంలో ముల్కల మల్లారెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి, మిఠాయిలు పంచుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు.సీనియర్ నాయకులు మున్నా రాజా సిసోడియా, తుల మధుసూదన్ రావు లు మాట్లాడుతూ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయ ఉపాధ్యాయ వంటి మహనీయుల బలిదానాల వలన బిజెపి నిర్మితమై, దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో పరిపాలన కొనసాగించిందని, యువత పెద్ద ఎత్తున పార్టీని ఆదరిస్తోందని అన్నారు.ముల్కల మల్లారెడ్డి ఆరోగ్య



సమస్యలు ఉన్నప్పటికీ, పార్టీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం కార్యకర్తల మనోబలాన్ని రెట్టింపు చేస్తుందని, భవిష్యత్తులో తెలంగాణలో ప్రజలు మార్పు కోరుతున్నారు, అందుకు బిజెపి సిద్ధంగా ఉందని తెలిపారు.వారు కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలు, భూదందాలు, సెటిల్మెంట్లతో ప్రజలు విసుగు చెందారని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని కూడా అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ముల్కల మల్లారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు మున్నా రాజా సిసోడియా, సీనియర్ నాయకులు గోలి రాము, కాసెట్టి నాగేశ్వరరావు, తుల మధుసూదన్ రావు, డాక్టర్ రఘునందన్, తిరుపతయ్య యాదవ్, లింగన్నపేట విజయ్ కుమార్, తాజ్, గంగన్న, దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తాళ్ళ రవిందర్



ఆదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి )తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తాళ్ళ రవిం దర్ నియమితులయ్యా రు. పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న గారి ఆదేశాల మేరకు ఆది వారం ఈ నియామకం జరిగింది. ఈ సందర్భం గా తాళ్ళ రవిందర్ మీడియా ద్వారా తన కృతజ్ఞతలను తెలియజేశారు. తాళ్ళ రవిందర్ మాట్లాడుతూ, నా మీద నమ్మకంతో ఆదిలాబాద్ జిల్లా బాధ్యతలను అప్పగించిన నా దైవం, నా నాయకుడు తీన్మార్ మల్లన్న కి నా శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. ఈ పదవిని ఒక అధికారంగా కాకుండా, జిల్లా ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతగా భావిస్తున్నాను. అలాగే నాకు అండగా నిలిచిన జిల్లా ఇంచార్జి కొమ్ముల ప్రవీణ్ రాజ్ కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీ కుమార్ యాదవ్ అన్న కి నాయొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ జెండాను జిల్లాలోని ప్రతి గడపకు తీసుకెళ్లడమే నా లక్ష్యం. నిరుద్యోగులు, రైతులు మరియు బడుగు బలహీన వర్గాల గొంతుకై పనిచేస్తూ.. జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తాను. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాజ్యాధికార సాధన దిశగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాను అని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ నియామకం పట్ల జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవిందర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాలుష్యం పై ఫిర్యాదు

**పొల్యూషన్ కంట్రోల్ బోర్డును ఆశ్రయించిన ప్రజలు**

**పర్యావరణానికి హాని జరుగుతోందని ఆందోళన**



జైపూర్ ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి నిజామాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల ఏర్పడుతున్న కాలుష్యంపై జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న పొగ బూడిద (ఫ్లై యాష్)రసాయన వ్యర్థాలు పరిసర గ్రామాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా గాలి, నీటి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే పలువురు గ్రామస్తులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని పంటల దిగుబడులు కూడా తగ్గుతున్నాయని పేర్కొన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మరింత ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవర్ ప్లాంట్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కాలుష్య నియంత్రణ చర్యలను అమలు చేయాలని కోరారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన అధికారులు, సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




బెజ్జూర్ ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ సమీపంలో తాజా మాజీ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా తెలంగాణ జావిద్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ. ఎండ వేడి నుండి ప్రజలను ఆదుకునేందుకు చలివేంద్రాన్ని ఏర్పా టు చేయడం చాలా మంచి గొప్ప ఆలోచనదీంతో ఎండాకాలం బాటసారులకు. ప్రభుత్వ కార్యాలయాలకు వేళ్ళే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతుంది.నిత్యం పరిశుభ్రమైన చల్లటి మంచినీరు అందించేలా కృషి చేయాలన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజి ఎంపిటిసి పర్వీన్ సుల్తానా జావిద్ తెలిపారు. రానున్న రోజుల్లోమరిన్ని సేవలు ప్రజలకు సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువులకి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



ఆసిఫాబాద్ ఏప్రిల్ 6:ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని గోయగం మరియు మహగం గ్రామపం చాయతీల్లో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ ఉప్ప సర్పంచ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశు వులకు టీకాలు నిర్వహించారు. గ్రామస్థులు మరియు ఇతరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



జన్నారం,ఏప్రిల్6 (ప్రజా జ్యోతి) జన్నారం మండల బీజేపీ అధ్యక్షుడు గుండవ రపు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.భారతదేశాన్ని అన్ని రంగాల్లో తీర్చుదిద్దిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కిందని అన్నారు.బీజేపీ అధికారం లోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణ లు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాల జలపతి, కొంతం శంకరయ్య, రమేష్ గౌడ్, గోలి చందు పిట్ట రాజారావు, శ్రీరాముల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య శిబిరం

**49 మందికి పరీక్షలు.. 29 మందికి మందుల పంపిణీ**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని రామ్‌నగర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99 ఫేజ్--2 కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రక్తపోటు, షుగర్, క్యాన్సర్, క్షయరోగం, హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. 14 ఏళ్ల బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇది ఉచితంగా లభిస్తుందని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు రూ.4 వేల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు వైద్య సేవలు పొందేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శిబిరంలో 49 మందిని పరీక్షించి, 29 మందికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా. రవిదాస్ (ఎంఎల్హెచ్‌పి), ఏఎన్ఎం రుక్మిణి, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మి, ఉష, జ్యోతి, నీరజ పాల్గొన్నారు.

## మంచిర్యాల కార్పొరేషన్ కో-ఆప్షన్‌కు 5 నామినేషన్లు




**మంచిర్యాల, 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ పదవులకు మొత్తం 5 నామినేషన్లు దాఖలయ్యాయి. దాఖలైన నామినేషన్లలో కొండ పద్మ, శేఖర్, జగన్మోహనరావు, మీనాజ్, తబుసుమ్, బెంజమిన్ సహా ప్రతిభావంతులైన అభ్యర్థులు కో-ఆప్షన్ కోసం మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించారు. ఈ నెల 9న జరగనున్న కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో అధికారికంగా కో-ఆప్షన్ ఎంపిక ప్రక్రియ పూర్తి కానుంది.

## సల్లుపల్లి వద్ద గంజాయి స్మగ్లింగ్‌కు చెక్ ఇద్దరు నిందితులు అరెస్ట్

**బెజ్జూర్,మండలం ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)** మహారాష్ట్ర నుంచి మంచిర్యాలకు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బెజ్జూర్ పోలీసులు పట్టుకుని స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేశారు. మండలంలోని సల్లుపల్లి ప్రాంతంలో ఆదివారం పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా, వారు మహారాష్ట్ర నుంచి గంజాయి తీసుకుని మంచిర్యాలకు తరలిస్తున్నట్లు బయటపడింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారి వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేశారు. అలాగే వారు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ను కూడా సీజ్ చేశారు. సిఐ సంతోష్ నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా మరియు మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## ఆహార భద్రతపై అవగాహన ర్యాలీ



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్06(ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల వైద్య ఆరోగ్య కార్యక్రమాల్లో నేడు ఆహార భద్రతపై అవగాహన ర్యాలీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నుండి ఐబి చౌరస్తాకు ప్రారంభమైంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత ర్యాలీని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మహేష్ వసురం,ఆర్ఎంఓ డా.శ్రీధర్,డెమో బుక్క వెంకటేశ్వర్,సిహెచ్ఓ వెంకటేశ్వర్లు,నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ సుజాత, విద్యార్థులు,వైద్య బృందాలు మరియు ఆరోగ్య కార్యకర్త లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చని తెలిపారు. ప్యాకెట్ ఫుడ్ తగ్గించి,చిరుధాన్యాలు మరియు సహజ ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఆహార భద్రత నియమాలను పాటించి ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని కోరారు.

## విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత చెన్నూరులో షీ టీమ్ అవగాహన సదస్సు



**మంచిర్యాల, 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ పర్యవేక్షణలో చెన్నూరు ఇన్స్పెక్టర్ శ్రీ బన్సీలాల్, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్.ఐ.లు హైమ, ఉషారాణి ఆధ్వర్యంలో చెన్నూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు – ఒక విద్యార్థిని క్రిమిసంహారక మందు తాగి మృతి చెందడం, మరో ఎనిమిదో తరగతి విద్యార్థిని హాస్టల్‌లో ఆత్మహత్యాయత్నం చేయడం వంటి ఘటనలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినుల్లో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్, షీ టీమ్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బన్సీలాల్, ఎస్.ఐ.లు మాట్లాడుతూ పరీక్షల్లో తక్కువ మార్కులు రావడం లేదా ఏదైనా విషయంలో ఓడిపోవడం జీవితాంతం ప్రభావం చూపదని, అది ఒక నేర్చుకునే ప్రక్రియ మాత్రమేనని వివరించారు. ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు. విద్యార్థినులకు యోగా, ధ్యానం మరియు శ్వాస వ్యాయామాల ద్వారా ఒత్తిడిని ఎలా తగ్గించుకోవచ్చో వివరించారు. తమ సమస్యలను మనసులో దాచుకోకుండా నమ్మకమైన స్నేహితులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. షీ టీమ్ సేవలు, వాటి ఉద్దేశాన్ని వివరించి, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385లను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత అవసరమని, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో గుర్తుతెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు మరియు ఫోటోలు పంచుకోవడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్ వేధింపులకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆస్థిపన్ను చెల్లింపుతో కార్పొరేషన్ కు ఆదాయం!



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్06(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆస్తి పన్ను వసూళ్లకు మంచి స్పందన లభిస్తోంది. ముందుగానే పన్ను చెల్లించే వారికి 5 శాతం రిబేట్ (డిస్కౌంట్) ప్రకటించడంతో పౌరులు ఆసక్తి చూపుతూ చెల్లింపులు చేస్తున్నారు. ఈ నెల2వ తేదీన రూ.1,30,000,3న రూ.3,17,448,4న రూ.19,44,499,5 రోజున రూ.2,16,000 వసూలైనట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ముందస్తుగా పన్నులు చెల్లిస్తే డిస్కౌంట్ లభిస్తుందనే అవగాహన పెరగడంతో ప్రజలు చెల్లింపులు చేయడానికి ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆదాయం పెరగడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలు సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించుకుని ఆస్తి పన్నులు ముందుగానే చెల్లించాలని,5 శాతం రిబేట్‌ను పొందడంతో పాటు నగర అభివృద్ధికి సహకరించాలని అధికారులు ప్రజలను కోరారు.

## సీఎం పీఎఫ్ చిట్టీలు ఇక ఇవ్వరా?

**సిఐటియు ఆందోళన**



**మంచిర్యాల, 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సిఐటియు వ్యవస్థాపక సభ్యులు అయిన బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుల్ల బాలాజీ, కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు గత మూడు-నాలుగు సంవత్సరాలుగా సీఎంపీఎఫ్ (సెంట్రల్ మాస్టర్ ప్రావిడెంట్ ఫండ్) చిట్టీలు ఇవ్వడం లేదని తెలిపారు. దీనివల్ల కార్మికుల పట్టు పైసలు జమ అవుతున్నాయో, పక్కదారి ఏమైనా పడుతున్నాయో మోనని కార్మికులలో ఆందోళన నెలకొని ఉందన్నారు. సింగరేణి అధికారులు పట్టించుకోకపోవడం వలన ప్రతి సంవత్సరం కట్టవలసిన వడ్డీరేటును తక్కువగా కడుతూ కార్మికులను సీఎంపీఎఫ్ వారు మోసగిస్తున్నారని తెలిపారు. పారదర్శకత కోసం కార్మికుల మొబైల్‌లో ఆన్లైన్ ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని అధికారులు తెలిపినా, ఆచరణలో తగిన మార్పు జరగడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కావున కార్మికులకు భరోసా కల్పిస్తూ సీఎంపీఎఫ్ అమౌంట్ చిట్టీల రూపంలో ప్రతి కార్మికునికి అందజేయాలని కోరారు. లేకపోతే, కార్మికులు చేపట్టబోయే ఆందోళనపై సింగరేణి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని వారు కోరారు. అంతేకాక, గెలిచిన ప్రాథమిక సంఘాలు కార్మికుల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం చేతుల్లో ఉంటున్నారని, ఆర్ఎల్ సి ఇచ్చిన రెండు సంవత్సరాల కాల పరిమితి ముగిసినందున అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాల్సిన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిళ్ళ శ్రీనివాస్, పేరుక సదానందం, విజయ్ పాల్గొన్నారు.

# పరీక్షల ఆందోళన వద్దు ధైర్యంగా ఉండండి

### ఆత్మహత్యలు పరిష్కారం కాదు

### ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినులకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన చెన్నూర్ సీఐ, కోటపల్లి ఎస్సై







**మంచిర్యాల, 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి, పోలీసుల పట్ల నమ్మకాన్ని బలపర్చడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. కృష్ణ, కోటపల్లి ఎస్సై రాజశేఖర్ సోమవారం కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ ను సోమవారం సందర్శించారు. పోలీస్ అధికారి సీఐ కృష్ణ విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారి భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించారు. పరీక్షా ఫలితాల సమయంలో అనవసర ఆందోళనకు గురై ఆత్మహత్యల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని, ఓటమిని కూడా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. హాస్టల్ భోజన సౌకర్యాలను పరిశీలించిన వారు, విద్యార్థినులతో సమానంగా కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. "విద్యార్థులతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉంది. వారిలోని ఉత్సాహాన్ని చూసి గర్వంగా ఉంది," అని సీఐ కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినులకు పెన్నులు మరియు చాక్లెట్లు కూడా పంపిణీ చేయబడ్డాయి. పోలీస్ భరోసా అందుబాటులో మహిళా కానిస్టేబుళ్లు విద్యార్థినులు ఎలాంటి సమస్య ఎదురైనా, ఆపదలో ఉన్నా తక్షణమే పోలీసులను సంప్రదించవచ్చని సీఐ సూచించారు. ఈ సందర్భంగా, మహిళా పోలీస్ కానిస్టేబుళ్ల ఫోన్ నంబర్లు విద్యార్థినులకు అందజేయబడ్డాయి. "ఏ సమయంలోనైనా మనను సంప్రదించ వచ్చు, పోలీసులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారు," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎస్సై రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, మహిళా కానిస్టేబుళ్లు మౌనిక, దీక్షిత, కానిస్టేబుల్ శ్రవణ్,, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల, 6 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని కోటపల్లి, మల్లంపేట, వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం తలపెట్టిన అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను నిరంతరం శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు నిర్ణీత ప్రమాణాల ప్రకారం ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయబడతాయని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాల్లో వరి వంగడాల తయారీ పద్ధతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవనం, గ్రామంలోని కంపోస్ట్ షెడ్‌లో తయారవుతున్న ఎరువును పరిశీలించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ఆహారం తయారీలో శుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని, వారి సంఖ్య పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార స్వామి, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పంచాయతీరాజ్ ఎ.ఈ. ప్రదీప్, గృహ నిర్మాణ శాఖ ఎ.ఈ. కార్తీక్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ప్రసాదం అందించిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రసాదాన్ని సోమవారం పిప్పిరి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు భక్తి పూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సీఎంకు విజ్ఞప్తి చేశారు. దండేపల్లి మండలం రెండో అన్నవరం గా పేరుగాంచిన గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి అవసరమైన అభివృద్ధి పనులు, సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య లు కూడా పాల్గొన్నారు.

## పంపిణీ ప్రక్రియను పరిశీలించిన ఉప సర్పంచ్ లాహు కుమార్

**లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు**

**సరైన పరిమాణంలో బియ్యం అందుతున్నదా అన్నదిపై ఆరా**





**ఆసిఫాబాద్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఖమన పంచాయతీ పరిధిలోని రేషన్ షాప్ నం. 4 లో మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ లాహు కుమార్ రేషన్ దుకాణాన్ని సందర్శించి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారులకు బియ్యం సక్రమంగా అందుతున్నదా, ఎలాంటి అవకతవకలు జరుగుతున్నాయా అన్న అంశాలపై ఆయన ఆరా తీశారు. పంపిణీ సమయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన ఉప సర్పంచ్, వారికి సరైన పరిమాణంలో బియ్యం అందుతున్నదా అని విచారించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చూడటం తమ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు సంగీత పాల్గొని పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై బియ్యం స్వీకరించారు.

## సీఎం సభకు భారీగా హాజరైన మంచిర్యాల జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



**మంచిర్యాల, 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు నేటికి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం పిప్పిరిలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లి పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా నలుమూలల నుంచి అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లే రమ్యతో పాటు కార్పొరేటర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా సభకు హాజరయ్యారు. సభకు హాజరయ్యేందుకు ప్రజలకు సౌకర్యంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో సభ ప్రాంగణం జనసందోహంగా మారింది.

## కిరాణా షాపుల పేరుతో కల్తీ మద్యం, గుడుంబా విక్రయాలు అరికట్టాలి

**మహిళా సంఘాలు ఎక్సైజ్ శాఖ అధికారు లతో కలిసి అవగాహన కల్పించిన సిర్పూర్ (టి) సర్పంచ్ నాగమణి**





**ఏప్రిల్ 6, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని శివాపూర్, పాతట్లగూడ, షేక్ అహ్మద్ గూడ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలతో పాటు సిర్పూర్(టి)లోని తదితర కిరాణా దుకాణాల్లో అదేవిధంగా బెల్ట్ షాపుల్లో కల్తీమద్యం గుడుంబా విక్రయిస్తున్నా రని వాటిని అరికట్టాలని మహిళా సంఘాలు, ఎక్సైజ్ శాఖ అధికారుల తో కలిసి ప్రజలను చైతన్యం చేస్తు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.సర్పంచ్ నాగమణి,ఈ సందర్భంగా మాట్లాడుతూ, కిరాణా పేరుతో కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నా యని,గుడుంబా కూడా అమ్ముతున్నట్లు ఆరోపించారు.వీటితో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు.కుటుంబ సభ్యులు వీటితో ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు.ప్రజలు ఇలాంటి కార్యకలాపాలకు దూరం గా ఉండాలని అన్నారు. ఎక్కడైనా కల్తీ మద్యం గుడుంబా వివరాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖ కు సమాచారం అందించా లని సూచించారు. ఈకార్య.క్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు ఎస్పీ ప్రత్యక్ష పరిష్కారం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 6 జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను స్వయంగా విని, వాటిని చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 12 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్ అధికారు లతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ సూచనలు చేశారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

## ఏ పి ఓ ప్రమీల పై వచ్చిన కథనం అ వాస్తవం

**నిర్మల్, ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి)**లక్ష్మణ్ చందా మండలం లో ఏ.పి.ఓ పని చేస్తున్న ప్రమీల మీద ఇచ్చిన అభియోగం లోతుగా పరిశీలించగా కొందరు వ్యక్తులు కావాలనే తప్పుడు సమాచారం ఇచ్చారని, రాజకీయ కక్ష్య సాధింపుగా కొందరు ఆమెను సస్పెండ్ చేయాలనీ ప్రమీల పై వచ్చిన ఆరోపణలు అవస్తావమని తెలిపారు.

## సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు 4 పై కేసు నమోదు

**మిల్లింగ్ చేసి ఇవ్వవలసిన ప్రభుత్వ సిఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా దుర్విని యోగం చేసిన కేసులో సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు 4 పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన సిర్పూర్ (టి) పోలీసులు**

**ఏప్రిల్ 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా,సిర్పూర్-(టి) మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన సాయి బాలాజీ అగ్రో టెక్ రైస్ మిల్ యజమానులు ప్రభుత్వానికి చెందిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఇవ్వవలసిన సిఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా దుర్వినియోగం చేసిన కేసులో ఈ రోజు పోలీసులు అరెస్ట్ చేశారు.సదరు మిల్లర్ టిజిఎస్సి ఎస్సిఎల్ (తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్) వారితో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం చేసుకొని రబీ 2023--24 సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ వడ్లను మిల్లింగ్ చేసి బియ్యంగా ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉంది. అయితే సుమారు 1825.744 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని, ఫైన్ మరియు ఇంటరెస్ట్ కలిపి సుమారు 2702.797 మెట్రిక్ టన్నుల వడ్లు లేదా రూ.6.91 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైంది.సదరు బియ్యాన్ని భాగ్యలక్ష్మి రైస్ మిల్ మరియు సువర్ణ రైస్ మిల్ ద్వారా కోళ్ళ దాణా మరియు ఇతర అవసరాల కోసం విక్రయించి సుమారు రూ.3.8 కోట్లు పొందినట్లు, అందులో ఎక్కువ భాగం వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించినట్లు పోలీసు విచారణలో తేలింది.ఈ విషయమై సివిల్ సప్లయ్స్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరచడం జరిగిందని పోలీసులు తెలిపారు.ఈ కేసులో ఇంకా విచారణ కొనసాగు తోంది. కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

**జిల్లా యువజన, క్రీడా అధికారి**

**మంచిర్యాల, 6 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** 2026--2027 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికల్లో మంచిర్యాల జిల్లా నుండి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి ఎంపికలకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.

**బాలురు:**

పల్లెర్ల శ్రేయష్, కొండ హరి హరన్, రాకం వేధాంత్, గాలిపెల్లి శివ తేజ, రామంచ కృతిక్, దోమల గౌతమ్ రామ్, ఆరే శ్రీ సహ స్, రావర్ల అనురాగ్, మహమ్మద్ అర్షముద్దీన్, మేంగని అనిరుధ్.

**బాలికలు:**

బొమ్మెన అద్విక, బొంగురాల మాన్వి, కావేర తీక్షిత, రొడ్డ శాన్విక, చింతం సింధుజ, మలవత్ సాయి పల్లవి, సింగతి అక్షయ, కొడపర్తి లితాక్ష, బానోత్ హిమాజ, ధరావత్ అక్షయ.

మొత్తం 20 మంది విద్యార్థులు (10 బాలురు, 10 బాలికలు) మంచిర్యాల జిల్లా నుండి రాష్ట్ర స్థాయి ఎంపికలకు ఎంపికయ్యా రని అధికారి తెలిపారు.ఈ విద్యార్థులు ఈనెల 27 నుంచి 01-05-2026 వరకు జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి క్రీడా పాఠశాలల్లో ప్రవేశం పొందాలని జిల్లా యువజన, క్రీడా అధికారి ఆశాభావం వ్యక్తం చేశారు.

## యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్**



**మంచిర్యాల, 6 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ సూచించారు.మంచిర్యాల జిల్లా సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో ఐఎన్టీయూసీ ఆర్కే-7 గని ఆధ్వర్యంలో కార్మికులకు క్రికెట్ టోర్నమెంట్ను ఫిట్ సెక్రటరీ రౌతు సత్య నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ హాజరై మాట్లాడారు.క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో మేయర్ ధర్ని మధుకర్ పాల్గొని విజేత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. యువత క్రీడలలో మరింత చురుకుగా పాల్గొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతు లు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు, కార్పొరేటర్ ఖాలిద్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కలవని శ్యామ్, పేరం రమేష్, ఆల్ ఇండియా కమిటీ మెంబర్ భీమ్ రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గరిగ స్వామి, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తిరుపతి రాజులు, యూత్ వింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఏరియా సెక్రటరీలు అశోక్, వీరమల్లు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు, మైన్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఐటీడీఏ పరిపాలన అధికారి దామోదర స్వామి**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దర ఖా స్తులపై క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరిష్కరించే వి ధంగా అధికారులు సమన్వ యంతో చర్యలు తీసుకోవాల ని ఉట్నూర్ ఐటీడీఏ ఏవో దా మోదర్ స్వామి అన్నారు. సో మవారం కార్యాలయం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్ర మంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు. భీంపూర్ మండలం తాంసి కె గ్రామానికి చెందిన గ్రామస్తులు తమకి గొర్రెల లో న్ మంజూరు కల్పించమని, ఉట్నూర్ మండలం ఉట్నూర్ గ్రామానికి చెందిన మెస్రం కార్తీ క్ తనకి రికార్డు అసిస్టెంట్ ఉ ద్యోగం కొరకు అర్జీ కోరారు. ఆదిలాబాద్ మండలం ఆది లాబాద్ గ్రామానికి చెందిన కు డిమెత శ్రీనివాస్ తనకి ఇంది రమ్మ ఇల్లు మంజూరు కల్పిం చమని అర్జీ కోరారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సం బంధిం చిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆత్రం సమ్మక్క హత్య కేసులో నిందితుడి పై కఠిన చర్యలు తీసుకుంటాం

**సాక్షులను విచారించి వాంగ్మూలాల రికార్డ్:**

**బాధిత కుటుంబానికి పరామర్శ, ధైర్యంగా ఉండాలి:**

**కాగజ్నగర్ డిఎస్పి వహీద్ ఉద్దీన్**



**ఏప్రిల్ 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ ఆత్రం సమ్మక్క హత్య కేసులో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాగజ్నగర్ డీఎస్పీ వాహిఉద్దీన్ తెలిపారు. సోమవారం పెంచికలపేట పోలీస్ స్టేషన్లో బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారికి ధైర్యంచెప్పారు.అదేవిధంగా సాక్షులను విచారించి వారి వాంగ్మూలాలను రికార్డు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ప్రేమ పేరుతో మోసం చేసి వివాహం చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి అనంతరం అడవిలోకి తీసుకెళ్లి దారుణంగా హత్య చేసిన జైహింద్పూర్కు చెందిన జలపతి పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిందితుడికి చట్టపరంగా శిక్ష పడేలా పోలీసులు కృషి చేస్తారని తెలిపారు.అలాగే, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందాల్సిన పరిహారం త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంట ామని, స్థానిక తహసీల్దార్ తిరుపతి ఆధ్వర్యంలో అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐ కుమారస్వామి, ఎస్సై అనిల్ కుమార్, బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల కల సాకారం

**జిల్లాకే ప్రభుత్వ యూనివర్సిటీ**

**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి లోకం**

**నేరడిగొండ ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి:** జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చారిత్రాత్మక ప్రకటన చేశారు. సోమవారం ఆదిలాబాద్లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడు తూ ఈ ప్రకటన చేశారు. 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సంద ర్భంగా నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటిం చారు.జిల్లాలో యూనివర్సిటీ లేకపోవడంతో ఆదివాసీ, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరా బాద్, నిజామాబాద్ వంటి దూర ప్రాంతాల కు వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల విద్యార్థులు ఆర్థికంగా, ప్రయాణ పరంగా తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గత కొంతకాలంగా విద్యార్థి సంఘాలు, సామా జిక కార్యకర్తలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తు పోరాటం చేస్తున్నారు.జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్, సామాజిక కార్యకర్తలు సోలంకి ప్రశాంత్, నర్సింగ్ దాస్ తదితరులు పలు మార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించారు. గతంలో జిల్లాకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ములుగుకు తరలిపోవడంతో జరిగిన అన్యాయాన్ని కూడా వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొత్తగా మంజూరు చేసే యూనివర్సిటీని నిర్మల్ జిల్లాకు కాకుండా అదిలాబాద్ జిల్లాలోనే ఏర్పాటు చేయాలని నిరంతరం డిమాండ్ చేశారు.ఇటీవల మార్చి 7న నేరడిగొండ మండలానికి విచ్చేసిన జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును రాథోడ్ సందీప్ బృందం కలిసి వినతి పత్రం అందజేసింది. అదిలాబాద్ జిల్లాలో గిరిజన, ఆదివాసీ విద్యార్థులు అధికంగా ఉన్నారని, ఉన్నత చదువుల కోసం ఇతర జిల్లాలకు వెళ్లడం వల్ల పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేయాల్సి వస్తోందని వివరిం చారు. దీనిపై స్పందించిన మంత్రి, సమస్య ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూల నిర్ణయం వెలువడింది.జిల్లా కేంద్రంలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేయా లని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించా రు. యూనివర్సిటీకి అవసరమైన భూ సేకర ణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఏర్పాటుతో జిల్లాలో ఉన్నత విద్య అవకాశాలు పెరగడం





తో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకా శాలు కూడా పెరుగుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే మళ్లీ జిల్లాకు వచ్చి యూనివర్సిటీ పనులకు స్వయంగా శంకు స్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి ప్రకటనపై జిల్లావ్యాప్తంగా హర్షాతి రేకాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. రాథోడ్ సందీప్ మాట్లాడుతూ, అదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని తమ విన్నపాన్ని మన్నించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో జిల్లాలోని వేలాది మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చేరువవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీఎం శ్రీ పథకంలో నిధుల గోలమాల్

**సిర్పూర్ (టి) జెడ్పీహెచ్ఎస్లో అక్రమాల ఆరోపణలు**

**జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని:**

**స్థానికులు తల్లిదండ్రుల డిమాండ్:**

**ఏప్రిల్ 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతి నిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధుల వినియోగంపై తీవ్ర వివాదం నెలకొంది. పాఠశాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను నియమ నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి.పీఎం శ్రీ మార్గదర్శకాల ప్రకారం, పాఠశాలల్లో జరిగే కొనుగోళ్లు పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా నమోదు చేయాలి. అలాగే కమర్షియల్, వ్యక్తిగత, సంస్థాగత వర్గాలుగా మాత్రమే వెండర్లను ఎంపిక చేయాలి. ముఖ్యంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు లేదా వారి కుటుంబ సభ్యు లకు పనులు ఇవ్వకూడదనే నిబంధన స్పష్టం గా ఉంది (కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్).అయితే సిర్పూర్ (టి) జెడ్పీహెచ్ఎస్లో ఈ నిబంధ నలు ఉల్లంఘించబడినట్లు పత్రాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయుడి కుటుంబ సభ్యు రాలు అయిన వ్యక్తి పేరిట మూడు విడతలుగా రూ.1,78,500, రూ.1,20,000, రూ.93,480 చొప్పున మొత్తంగా రూ.3,91,980 చెల్లింపులు జరిపినట్లు రికార్డుల్లో నమోదైంది. ఇది నిబంధనలకు విరుద్ధమని విమర్శలు వ్యక్తమవు తున్నాయి. అదే విధంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పేరిట రూ.2, 31,000, హిందీ ఉపాధ్యాయు డికి రూ.3,28,250, ఇతర సిబ్బందికి లక్షల్లో చెల్లింపులు జరిపినట్లు వివరాలు వెల్లడిస్తు న్నాయి. మొత్తం నిధుల వినియో గంపై స్పష్టత లేకపోవడంతో అనుమానాలు మరింత పెరుగు తున్నాయి.పీఎం శ్రీ మార్గదర్శకాల ప్రకారం రూ.75,000 కంటే ఎక్కువ ఖర్చులకు కొటేషన్లు తప్పనిసరి. అలాగే బ్యాంక్ ఖాతాల ద్వారా పారదర్శకంగా చెల్లింపులు జరగాలి. కానీ ఇక్కడ ఆ ప్రక్రియ లు సక్రమంగా పాటించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయబడినట్లు తెలుస్తోంది. జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి నిజానిజా లు బయటపెట్టాలని స్థానికులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓల స్పందన కోసం ప్రయత్నించగా స్పష్టమైన సమాధానం రాలేదు. పీఎం శ్రీ నిధుల వినియోగంపై పారదర్శకత పాటించక పోతే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# బాసర దేవాలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి








**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 6 ,( ప్రజా జ్యోతి ).**నిర్మల్ జిల్లాలోని బాసరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం పర్యటించి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.225 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టారు.ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకోగా, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు (జిల్లా ఇన్చార్జి మంత్రి), దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ జానకి షర్మిల తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమం త్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి మన వడికి అక్షరాభ్యాసం చేయించారు. అనంత రం సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు.దేవాలయ సమీపంలో రూ.225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి, అదనంగా రూ.200 కోట్లతో ముధోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబిం బించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమం త్రి, మంత్రులకు నిర్మల్‌కు ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపిక లుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, భైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు పోటెత్తిన మహిళలు




**నేరడిగొండ, ఏప్రిల్ 06: ప్రజా జ్యోతి ::**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా సోమవారం ఇచ్చోడ మండలంలోని పిప్రి గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభకు నేరడిగొండ మండలం నుండి మహిళలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి మహిళా సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కుమారి మహిళా సంఘం అధ్యక్షురాలు కీర్తి గౌడ్, ఆత్రం నీలా, సీసీ కూన కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత పట్ల ఆకర్షితులమై ఈ సభకు పెద్ద ఎత్తున హాజరైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినేందుకు మహిళలు ఉత్సాహం చూపారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షులు కీర్తి గౌడ్, ఆత్రం నీలా, సిసి కూన కవిత, వివో ఏ లస్మన్న, వివో ఎస్ లక్ష్మణ్ మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు, నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సురక్ష పై ప్రత్యేక అవగాహన రక్షణ కోసం ముందడుగు

**బాల సురక్ష మోటివేషనల్ ట్రైనర్ కుద్మేత చెంచులక్ష్మి:బి**

**ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వ హించాలి:**

**జ్యోతిబాపూలే ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ వసంత్ కుమార్;**



**ఏప్రిల్ 6 సిర్పూర్ (టి) నియోజ కవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గం లోని బెజ్జూర్ మండల కేంద్రంలో ఉన్న జ్యోతిబాపూలే ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో బాల సురక్ష మోటివేషనల్ ట్రైనర్ కుద్మేత చెంచులక్ష్మి ఆధ్వర్యంలో బాల సురక్ష పై ప్రత్యేక అవగా హన కార్యక్రమం ఏర్పాటు చేసి పిల్లల సురక్ష పై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ వసంత్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కు"సేఫ్ టచ్ -- అన్ సేఫ్ టచ్" గురించి విద్యార్థులకు వివరించి విశ్లేషించి, క్లుప్తముగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. ఇంపాక్ట్ సంస్థ సభ్యులు కే.దర్శన, కే .దుర్గా,ప్రముఖ మోటివేషనల్,బాల సురక్ష ట్రైనర్ కుద్మేత చెంచు లక్ష్మి మాట్లాడుతూ, చిన్నపిల్లలు తమ శరీర భాగాల గురించి తెలుసుకోవడం, సేఫ్, అన్ సేఫ్ టచ్‌ను గుర్తించడం, అపరిచిత వ్యక్తుల నుంచి జాగ్రత్తగా ఉండటం చాలా అవసరమని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ వసంత్ కుమార్, మాట్లాడుతూ, పిల్లల భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని, ప్రతి పాఠశాలలో నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో, బెజ్జూర్ జ్యోతిబాపూలే ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాసరలో సీఎం మనవడికి అక్షర శ్రీకారం







**బాసర దేవాలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**బాసర ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా లోని బాసరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం పర్యటించి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయ అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ .225 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టారు.ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకోగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ ఒ ప్రొహి బిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు (జిల్లా ఇన్చార్జి మంత్రి), దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభి నవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ జానకి షర్మిల తదితరులు పుష్పగు చ్ఛాలతో స్వాగతం పలికారు.బాసరలో సీఎం మనవడికి అక్షరాభ్యాస పూజలు చేశారు అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు ఆలయంలోని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు అమ్మవారి విశిష్టత చరిత్రను ముఖ్యమంత్రికి వివరించారు. వీరి వెంట డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చా ర్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర దేవ దాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రామారావు పటేల్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆల యంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు.దేవాలయ సమీపంలో రూ.225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి, అదనంగా రూ. 200 కోట్లతో ముధోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు నిర్మల్‌కు ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, భైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజంపేటలో కొత్త బోర్లు ప్రారంభం: గ్రామస్తులుకు తాగునీటి సౌకర్యం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండల కేంద్రం లోని రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని న్యూ రాజంపేటలో కొత్త బోర్లు సోమవారం ప్రారంభమయ్యాయి. సర్పంచ్ బుర్సా పోచయ్య ఎలక్ట్రికల్ మీటర్, ఎలక్ట్రికల్ పంప్ సెట్‌ను ప్రత్యక్షంగా ప్రారంభించి, గ్రామస్తులకు తాగునీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, వార్డు మెంబర్ తిరుసుల్ల నాన్నయ్య, స్థానిక వీధి ఆడపడుచులు కూడా హాజరయ్యారు. అధికారులు తెలిపారు, కొత్త బోర్లు మరియు పంప్ సెట్ ఏర్పాటుతో గ్రామస్తులు సురక్షితంగా మరియు నిరంతరంగా తాగునీటిని పొందగలుగుతారు.గ్రామస్తులు ఈ పథకాన్ని సంతోషంగా స్వీకరించి, ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా పని చేసిన అధికారులను ప్రశంసించారు.

## ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన





**బాసర ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** :నిర్మల్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి పునర్నిర్మాణానికి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. 225 కోట్ల రూపాయలతో చేపట్టి అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రామారావు పటేల్, తదితరులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే డి జిల్లా డిసిసి అధ్యక్షుడు వెడ్మా బొజ్జు,రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ హన్మంత్ రావు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.రూ.225 కోట్లతో బాసర ఆలయ పునః నిర్మాణం చేపట్టనున్నారు. తొమ్మిది అంతస్థుల రాజగోపురం, ఈశాన్యంలో కోనేరు నిర్మాణం చేయనున్నారు. మూడు రెట్లు పెరగనున్న బాసర దేవాలయ విస్తీర్ణం. శృంగేరి పీఠాధిపతుల అనుమతితో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పటికే బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేశారు. ప్రస్తుతం 2వేల చదరపు అడుగుల్లో గర్భాలయం ఉంది

## 3.18 కింటల్లా పీడీఎస్ బియ్యం పట్టుకొని ఒకరిపై 6ఏ కేసు నమోదు

**కాగజ్నగర్ మార్కెట్ లో 3.18 కింటల్లా పీడీఎస్ బియ్యం పట్టుకొని ఒకరిపై 6ఏ కేసు నమోదు చేసిన ఎన్ఫోర్స్మెంట్ డీటీలు శ్రీనివాస్ రాజ్ కుమార్**



**ఏప్రిల్ 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలోని గాంధీచౌక్, గోల్ మార్కెట్ లో రేషన్ కార్డు దారుల నుండి అక్రమంగా పిడిఎస్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు అందిన పక్క సమాచారం మేరకు సాయంత్రం 6 గంటలకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శ్రీనివాస్, రాజ్ కుమార్ వెళ్లి తనిఖీ చేస్తున్న క్రమం లో గాంధీ చౌక్,గోల్ మార్కెట్ లోని ఓ కిరాణా షాపులో (3.18) క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తుండగా ఓ వ్యక్తిని పట్టుకున్నా మని అన్నారు. ఇతని పై 6-ఏ కేసు నమోదు చేసి తదుపరి చర్యలకై పై అధికారులకు నివేదిక సమర్పించినట్లు ఎన్ఫోర్స్మెంట్ డీటీలు రాజ్ కుమార్, శ్రీనివాస్ తెలియజేశారు.

## అక్రమంగా చెట్లు నరికిన వ్యక్తి పట్టివేత




**జన్నారం,ఏప్రిల్6(ప్రజాజ్యోతి)** జన్నారం డివిజన్ తాళ్లపేట రేంజ్ పరిధిలోని తపాలాపూర్ సెక్షన్ రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా టేకు చెట్లను నరికి వేయడమే కాకుండా అడవి ప్రాంతంలో నిప్పు పెట్టినందుకు అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేసి నిందితుని అదుపులోకి తీసుకున్నారు. తాళ్ల పేట ఎఫ్ఆర్వో సుష్మారావు తెలిపిన వివరాల ప్రకారం దండ పెల్లి మండలానికి చెందిన జైనేని రాజేష్ అనే వ్యక్తి తపలాపూర్ సెక్షన్ రిజర్వుఫారేసి ప్రాంతంలో అక్రమంగా చెట్లు నరికి వేసినందుకు,అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టినందుకు గాను ఆ వ్యక్తిని పట్టుకొని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి నిందితున్ని రిమాండ్కు పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ సుష్మా రావు మాట్లాడుతూ అటవీ సంపదలను నాశనం చేసిన, అక్రమంగా చెట్లు నరికిన, అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు, అటవీ సంపదకు హాని కలిగించే విధంగా చేసిన అట్టివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రసూల్‌పల్లె గ్రామంలో డా. బి. జనక్ ప్రసాద్‌కు ఘనంగా సన్మానం

**డాక్టరేట్ రావడం సింగరేణి బొగ్గుగని కార్మికులందరికీ గర్వకారణము**


**ఐ ఎన్ టి యు సి నాయకులు హర్షం**

**మంచిర్యాల జిల్లా, 6, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా రసూల్‌పల్లె గ్రామంలో డా. బి. జనక్ ప్రసాద్ స్వగృహ సముదాయంలో ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన సన్మాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ నాయకులు, కేంద్ర నాయకులు, అన్ని గనుల పిట్ కమిటీ నాయకులు, కార్మికులు, ఉద్యోగులు, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్, క్లరికల్ స్టాఫ్ పాల్గొని డా. బి. జనక్ ప్రసాద్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్‌గా, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా సమర్థవంతమైన సేవలందిస్తున్న డా. బి. జనక్ ప్రసాద్ గారికి గౌరవ డాక్టరేట్ ప్రదానం కావడం సింగరేణి బొగ్గుగని కార్మికులందరికీ గర్వకారణమని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, దశాబ్దాలుగా కార్మిక రంగంలో ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, శాశ్వత వేజ్ బోర్డు సభ్యుడిగా కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న డా. బి. జనక్ ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ లభించడం ఐఎన్టీయూసీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గుగని కార్మికు లందరికీ గర్వించదగిన



విషయమని తెలిపారు. కార్మికుల సమస్యలు, జీతభత్యాలు, సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలపై అపారమైన అనుభవం కలిగిన డా. బి. జనక్ ప్రసాద్ కు ఈ గౌరవం లభించడం నిజమైన వ్యక్తికి తగిన గుర్తింపు దక్కినట్టేనని అన్నారు. భవిష్యత్తులో కూడా డా. బి. జనక్ ప్రసాద్ కార్మిక రంగానికి మరింత విస్తృతంగా సేవలందిస్తూ, కార్మిక సమస్యల పరిష్కారం లో ముందుండి కృషి చేయాలని, వారికి ఆయురారోగ్యాలు, శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు జెట్టి శంకర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సీ హెచ్ భీమ్ రావ్, కలవేణి శ్యామ్, గరిగ స్వామి, పి తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, ఎ రవీందర్ రెడ్డి, అశోక్, ఆర్ గోపాల్ రెడ్డి, ల్యాగల శ్రీనివాస్, పి మల్లారెడ్డి, ఐ తిరుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు, జీవన్ రావు, కే ప్రేమ్, ప్రవీణ్ తదితరులు, అన్ని మైన్స్, డిపార్ట్మెంట్‌ల పిట్ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి, ఉప ముఖ్య మంత్రికి పలు వినతి పత్రాలు అందజేసిన డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 6, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బజార్ హ త్నూర్ మండలంలోని పిప్పిరి లో సోమవారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ పలు వినతి పత్రాలు సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక వినతిపత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి సమ ర్పించారు. ఆదిలాబాద్ జిల్లా ఆదివాసుల అధికంగా నివ సించే వెనుకబడిన జిల్లాగా ఉన్న నేపథ్యంలో, జిల్లాలో వి ద్యా, సాగు, మౌలిక సదుపా యాల అభివృద్ధి, అత్య వస రమని డాక్టర్ నరేష్ జాదవ్ పే ర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కో సం ఆదిలాబాద్‌లో ఒక ప్రభు త్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, యువతకు ఉన్న త విద్య అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ ఇంజ నీరిం గ్ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో సా గునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కుప్టి ఇరిగే షన్, ప్రాజెక్టుకు ప్రత్యేక నిధు లు కేటాయించాలని విజ్ఞప్తి చే శారు. ఈ ప్రాజెక్టు అమలుతో వేలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చి రై తాంగం ఆర్థికంగా బలపడు తుందని తెలిపారు. ఆదిలా బాద్ జిల్లాలో చెరువుల పున రుద్ధరణ, కొత్త నీటి ప్రాజెక్టులు మంజూరు చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్ర త్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతంగా ఉన్నందున ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ప్రకటించి విద్య, వై ద్యం, రోడ్లు, తాగునీరు, పారి శ్రామిక రంగాల్లో సమగ్ర అభి వృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని కోరుతూ వినతిపత్రం ద్వారా కోరారు. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కో సం 1000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, రో డ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగు నీటి పథకాలు, విద్యా, వైద్య సదుపాయాలు మెరుగుపర చాలని డాక్టర్ నరేష్ జాదవ్ ముఖ్యమంత్రి ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ నరేష్ జాదవ్ గారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## బోథ్ ప్రాంత సమస్యలను పరిష్కరించండి



**బోథ్, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి కి పలు సమస్యలను విన్నవించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలంగాణ ప్రజా పాలన లో భాగంగా బోథ్ నియోజకవర్గ పరిధిలోని పిప్పిరి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హెలిప్యాడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి శాలువతో సన్మానించి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బోథ్ రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల, క్రీడ మైదానం, క్రీడ పాఠశాల, ఇంటిగ్రేటెడ్ డివిజన్ కార్యాలయాలు, డిగ్రీ కళాశాల, ధన్నూర్ బి గ్రామపంచాయతీ ను మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దాలని కోరారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యలకు పరిష్కారం చుపుతామని హామీ ఇచ్చారు.

## నిధుల కోసం సీయం కు ఆది లాబాద్ నేతల వినతి





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణా భివృద్ధికి తగిన విధంగా నిధులు కేటాయించి సహకరించాలని ఆది లాబాద్ మున్సిపల్ చైర్ పర్స న్ బండారి అనూష, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తో తో కలిసి సీ యం రేవంత్ రెడ్డి కి వినతి ప త్రం ఇచ్చారు. సోమవారం బజార్ హత్నూర్ మండలం పిప్పిరి లో సీయం సభకు హా జరై సభ అనంతరం సీయం రేవంత్ రెడ్డి ని కలిసి విన్నవిం చారు. అభివృద్ధికి కావలసిన నిధులు పూర్తి నివేదికలతో అందించారు.

**ఘణ స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్**

పిప్పిరి సభకు వచ్చిన తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి విక్రమార్క లకి హెలిపాడ్ వద్ద జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ స్వాగతం పలికారు.

**సీఎం డిప్యూటీ సీఎంలను స త్కరించిన గండ్రత్ సుజాత**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హ త్నూర మండలం పిప్రి గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక బహిరంగ సభకు విచ్చేసిన రాష్ట్ర ము ఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క కి శాలువాతో సత్క రించి స్వాగతం పలికిన మా జీ టీపీపీసీ గండ్రత్ సుజాత .

# మేము ఇచ్చిన హామీలను... మర్చిపోయే నేతలం కాదు

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ప్రజా సంక్షేమం కోసం మా ప్రభుత్వం పని చేస్తోంది**

**ఇచ్చోడ టౌన్, 06 : (ప్రజా జ్యోతి)** పిప్పిరి గ్రామంలో మొదలు పెట్టి, ఖమ్మం వరకు పీపుల్స్ పాద యాత్రను చేశాను. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత మాపై ఉందని, హామీలను మర్చిపోయే నేతలం తాము కాదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ పాద యాత్ర మూడేళ్లు పూర్తి చేసు కున్న నేపథ్యంలో సోమ వారం బోథ్ నియోజక వర్గం బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో నిర్వహించిన ప్రగతి పాలన బహి రంగ సభలో పాల్గొని డిప్యూటీ సీఎం మాట్లాడారు. పీపుల్స్ మార్చ్ లో ఇచ్చిన హామీల అమలు పై జీవో లను జారీ చేశామ న్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొ క్కటిగా నెరవేరుస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం మా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మానవీయ కోణంతో మా ప్రభుత్వం ముందుకెళ్తుం దన్నారు. ప్రజా పాలన లో భాగంగా ఈ ఒక్క రోజు సుమారు రూ. 1238 కోట్లతో చేపట్టే పనులకు శంకు స్థాపనలు చేశామని చెప్పారు. అన్ని వర్గాల పిల్లలు ఒకే ప్రాంగణంలో చదువుకోవాలనే సదుద్దేశ్యంతో రూ. 200 కోట్ల వ్యయంతో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేస్తున్నా మని, అందరికి బీమా



ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మాదేనని ఆయన ప్రకటిం చారు. కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అని చెప్పారు. గత ప్రభుత్వం తెలంగాణ ను అప్పుల కుప్పగా మార్చింద ని ధ్వజమె త్తారు. వివక్షలేని సమాజంగా తెలంగాణను మార్చుతామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రం లో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత కరెంటు ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, బోథ్, అదిలా బాద్ ఖానాపూర్ ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, పాయల శంకర్, బొజ్జు పటేల్, అదిలాబాద్ ఎంపీ, గోడం నగేశ్, మున్సిపల్ చైర్మన్లు, వివిధ శాఖల అధి కారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో అభివృద్ధి జాతర: రూ. 600 కోట్లకు పైగా పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



**బజార్‌హత్నూర్ ఏప్రిల్ 06( ప్రజాజ్యోతి ):** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో సరికొత్త అభివృద్ధి శకానికి ముఖ్య మంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సోమవారం బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి వందల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. విద్యారంగానికి పెద్దపీట: రూ. 440 కోట్లతో గురుకులాలు ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను చాటుతూ అత్యున్నత ప్రమాణాలతో కూడిన పాఠశాలల నిర్మాణానికి నిధులు కేటాయించారు:యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు: బోథ్ నియోజకవర్గంలోని అడేగామా మరియు నిర్మల్ జిల్లా సిర్గాపూర్‌లో చెరో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించే సమీకృత గురుకుల పాఠశాల కాంప్లెక్స్‌లకు పునాది వేశారు.ఆదిలాబాద్ నియోజక వర్గంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల (రూ. 20 కోట్లు), జైనథ్‌లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల భవన నిర్మాణానికి (రూ. 20 కోట్లు) శంకుస్థాపన చేశారు.

**రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా పలు ఎత్తిపోతల పథకాలు మరియు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు:**

బోథ్ నియోజకవర్గంలో పిప్రి ఎత్తిపోతల పథకం (రూ. 50.70 కోట్లు), తేజాపూర్ పథకం (రూ. 44.64 కోట్లు), మరియు ఖానాపూర్ నియోజకవర్గంలో ముత్నూర్ (త్రివేణి సంగం) లిఫ్ట్ ఇరిగేషన్ (రూ. 65.85 కోట్లు) పనులకు అనుమతులు లభించాయి. కొండాపూర్ వద్ద రూ. 13.46 కోట్లతో నిర్మించిన నూతన వంతెనను ప్రారంభించారు. ఇచ్చోడ-డెడ్రా రోడ్డు నిర్మాణానికి రూ. 30 కోట్లు, ఆదిలాబాద్ మున్సిపాలిటీలో వివిధ పనుల నిమిత్తం రూ. 30 కోట్లు కేటాయించారు. బోథ్ మండలం పొచ్చెరలో రూ. 45.15 కోట్లతో సాంకేతిక కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ నాగోబా దేవస్థాన అభివృద్ధి మరియు సుందరీకరణ ప్రాజెక్టుకు రూ. 20.10 కోట్లు కేటాయించి భక్తులకు తీపి కబురు అందించారు. ఉట్నూర్‌లో రూ. 15 కోట్లతో నిర్మించనున్న ఐటీడీఏ నూతన భవనానికి కూడా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు స్థానిక ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా రూపురేఖలు మార్చే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాసరలో సీఎం మనవడికి అక్షరాభ్యాస పూజలు



**బాసర ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి పుణ్యక్షేత్రానికి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా అమ్మవారి ప్రత్యేక అక్షరాభ్యాస మండపంలో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి , ప్రత్యేక అక్షరాభ్యాస పూజలు జరిపించరు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు ఆలయంలోని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు అమ్మవారి విశిష్టత చరిత్రను ముఖ్యమంత్రికి వివరించారు. వీరి వెంట డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రామారావు పటేల్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సోన్ ,ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)** సోన్ మండల కేంద్రంలో సోమ వారం రోజున సోన్, మాదాపూర్, పాక్ పట్ల, బొప్పరం, న్యూ వెల్మల్ ఆయా గ్రామాలలో బీజేపీ మండల అధ్య క్షులు మార గంగారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినో త్సవ వేడుకలు ఘణంగా జరుపు కు న్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్ పాల్గొనడం జరిగింది. పార్టీ కార్యకర్త లు, అభిమానులు, తదితరు లు పాల్గొన్నారు.

## కడెం లో ఘనంగా బిజెపి ఆ విర్భావ దినోత్సవం



**కడెం,ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)** కడెం మండల కేంద్రంలో సోమ వారం బీజేపీ మండల అధ్య క్షులు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావదినోత్సవం ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఇందులో నాయకులు మోహన్ నాయక్, జక్కుల సత్తన్న, రాపర్తి శ్రీను, పూస శ్రీరామ్, మాధవ సింగ్, రమణ రెడ్డి, ములికి కృష్ణ, రవి గౌడ్, దేవ రాజ్, ముక్కెర గంగాధర్, ప్ర సాద్, దిరాజ్, పాలకుర్తి నాగే ష్, రంజిత్, శ్రావణ్ కుమార్, రాపెల్లి కొండయ్య, బైరి రమేష్, రాజేందర్, పార్టీ కార్యకర్త లు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.